భారత్ సమాచార్.నెట్

BHARATH SAMACHAR DIGITAL

1, నవంబర్ 2025, శనివారం భారత్ సమాచార్

# ఆయిల్ పామ్ సాగు ఒక కల్పవృక్షం: మెదక్ అదనపు కలెక్టర్



**భారత్ సమాచార్.నెట్, మెదక్ జిల్లా :** ఆయిల్ పామ్ సాగు ఒక కల్పవృక్షం లాంటిదని, ఐదేళ్లు కష్టపడితే జీవితాంతం రైతులకు నిరంతర ఆదాయం లభిస్తుందని మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ అన్నారు. శుక్రవారం హవేలీఘనాపూర్ మండలంలోని రైతు వేదిక వద్ద ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో సహకార సంఘాల సీఈవోలు, రైతులకు ఆయిల్ ఫామ్ సాగుపై అవగాహన సదస్సు నిర్వహించారు.

ముఖ్యఅతిథిగా పాల్గొన్న అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆయిల్ ఫామ్ సాగు కోసం ప్రత్యేక ప్రోత్సాహకాలను అందిస్తున్నాయని తెలిపారు. ఆయిల్ ఫామ్ పంట దిగుబడి రావడం ప్రారంభమైతే సుమారు 25 నుంచి 30 సంవత్సరాల పాటు వరుసగా ఆదాయం వస్తుంది అన్నారు. అంతేకాకుండా, తక్కువ నీటితో ఎక్కువ విస్తీర్ణంలో సాగు చేయవచ్చని, రైతులు ఈ ప్రయోజనాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

**మరిన్ని కథనాలు :**

నాణ్యమైన ధాన్యం కొనుగోలు చేయాలి: మెదక్ కలెక్టర్

© 2025 Bharath Samachar